# శ్రీమతిగారి ఎలుకల వేట!

★

రచన : శ్రీ మంతెన సూర్యనారాయణరాజు

**ఓం కేశవాయనమః,** ఓం మాధవాయనమః, ఓం **నారాయణాయనమః,** ఓం...అబ్బబ్బ! కామాక్షి **తెల్లవారిందంటే** ఎలుకల్ని చంపడానికి. చక్కగా స్నానం **చేసి పూజ చేసు**కుంటూంటే నువ్వు అదిగో అక్కడ ఇదిగో **యిక్కడ** అంటూ అటో పోటూ యిటో పోటూ కర్రతో **పొడుస్తూంటే** ఎట్లాగే!' అన్నాడు సుబ్బావధాని.

**ఈలోగా** అవధాని కొడుకు జైగణేష్ ముఖం కడుక్కుని లోనికొస్తూ 'అమ్మా! నా వాహనాన్ని అలా చంపేస్తే ఎట్లాగే!' అంటూ చమత్కరించాడు.

**ఆతని** మాటలు ప్రక్కింటి పిన్నిగారు విని ఫక్కున నవ్వింది.

కామాక్షికి ఎలుక చిక్కక ఆమె నవ్వుకు చిర్రెత్తుకొచ్చి 'మీకేవిటి పిన్నిగారూ! మొన్నటికి మొన్న పండక్కి ఆయన ప్రేమతో కొన్న షిఫాన్ జార్జెట్ చీర ఒక్కసారంటే ఒక్కసారి కట్టుకున్నాను. అంతే! పీటి ముఖం మండా కొట్టిపారేసాయి. ఇలా గొచ్చావా!' అంటూ ప్రక్కకు పరిగెత్తిన ఎలుకపిల్ల కన్నంలో దూరినట్టు పసిగట్టి తన చేతిలోవున్న కర్రతో బలంగా పొడిచింది. అది లోపలే 'కిస్‌కిస్' మంటూ చచ్చి ఊరుకుంది. దాన్ని అతి కష్టంమీద బయటకు లాగి తీసికెళ్ళి బైట వీధిలో పారేసింది.

భర్త పూజ ముగియగానే కాఫీ తీసుకెళ్ళిచ్చింది.

దాన్ని తీసుకుని ఖాళీకప్పు భార్య కిస్తూ 'అవధాని పోన్లేవే పాపం! ఎలుక తినేదెంత? మనం పోగొట్టుకునే దెంత?' అన్నాడు.

ఆమె కప్పు టేబుల్‌మీద పెట్టి 'అయ్యో! అలాగంటారేమిటండీ! మీరు వీధిలోకెళ్ళి పేపరు చదువుకోండి! నేను ఇక్కడ సామానంతా ప్రక్కకుతీసి ఆ బీరువా వెనుక నక్కిందేమో దొంగ ఛడవ చూస్తాను' అంటూ భర్తను ముందు గదిలోకి పంపి టపీమని తలుపు గడియ వేసింది.

సామానంతా గది మధ్యలో పెట్టి బీరువా జరిపింది. ఎలుక జాడ కనిపించలేదు. పెరటి తలుపులు కూడా వేసింది. బీరువా గట్టిగా ముందుకు లాగింది. మరో ఎలుక 'కిచ్‌కిచ్' మంటూ దిక్కుతోచని దొంగాడిలా అటూ ఇటూ పరిగెట్టసాగింది. బియ్యం డబ్బామీద చీపురుకట్ట తీసి గురిచూసి ఒక్కటి కొట్టింది. ఆ ఎలుక చచ్చింది. దాన్ని చూసి ఆనందంగా కామాక్షి విజయగర్వంతో దానితోక పట్టుకొని వీధిలోకి విసిరేస్తూ 'ఇవ్వాళతో పీడ విరగడయ్యింది' అంటూ లోనికొచ్చింది.

అవధాని తలుపులు కొట్టాడు యిక తీయమన్నట్టు. ఆమె తలుపు తీసింది. బట్టలు వేసుకుని కూరలకని బజారికి వెళ్ళిపోయాడు అవధాని.

జైగణేష్ తల్లి అందించిన కాఫీ అందుకుంటూ 'అమ్మా మొత్తానికి నీ పంతం నెగ్గించుకున్నావే! పట్టుదలంటే అలా వుండాలి! ఎందుకు నాన్నా వున్నాడు. ఆ డిపార్ట్‌మెంటల్ టెస్టు ఏటా వ్రాస్తాడు. ఫెయిల్ అవుతాడు' అన్నాడు.

'బాగా చెప్పావురా బడుద్దాయ్! ఆయన మాటెలావున్నా ఏదో ఉద్యోగంచేసి ఇల్లు గడిచేలా చేస్తున్నాడు. నువ్వు వున్నావు ఎందుకు? ఎం.ఏ. ఫస్టు క్లాస్‌లో పాసయి అయిదేళ్ళయ్యింది. ఉద్యోగంలేదు సద్యోగంలేదు' అంటూ దెప్పిపొడిచింది.

కొద్దిగా మనస్సు చివుక్కుమన్నా తేరుకుని 'అమ్మా! నా ప్రయత్నంలో ఏంలేదు! కాకపోతే అగ్రజాతిలో పుట్టడమే నేను చేసిన నేరం. లేకపోతే మొదట ఇంటర్‌వ్యూకెళ్ళిన ఉద్యోగమే వచ్చేది' అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు.

♦ ♦ ♦

ఒక రాత్రివేళ కామాక్షికి ఎలుక చేసిన శబ్దానికి మెలకువ వచ్చేసింది. కోపంగా లేచింది. లైటువేసి మడతకుర్చీ కర్రలాగి 'మీ ముఖాలు ఈడ్వా! మాయదారి బిళ్ళ బెటు! వెధవ ఎలుకల గోల' అంటూ విసుక్కుంది.

భర్తకి దగ్గరగా మంచంకోడు దగ్గర ఏదో కదిలినట్టై కర్ర అటు విసిరింది. అది కనిపించినట్లే కనిపించి ఎటో దూకేసింది. ఏమయినా సరే యింట్లో ఎలుకల శేషం ఉండకూడదనే నిశ్చయానికొచ్చింది కామాక్షి. కర్ర చేత్తో పట్టుకుని లైటు తియ్యకుండా మంచంపైన కూర్చుని వుండిపోయింది.

అవధానికి దోమలు కుట్టి నిద్ర పట్టక వంటిపై నుళి

పర్యంతం దుప్పటి కప్పేసాడు. ఫేన్‌గాలి హోరెత్తి పోతోంది. మధ్య మధ్య కామాక్షి కునికిపాట్లు పడుతూ మళ్ళీ మేల్కొవడం చేస్తోంది. భర్త పడుకొన్న మంచం చివర ఏదో కదిలినట్లయి తప్పకుండా అది ఎలుకే అయ్యుంటుందని బలంగా కర్రతో ఒక్కటేసింది.

'అయ్యో! ముదనష్టపు పీనుగా! చంపావుగదే!' అంటు అవధాని దుప్పటి తొలగించి కుడికాలు బొటనవ్రేలు చూసుకున్నాడు.

ఇంకేముంది రక్తం చిమ్ముకొచ్చేస్తూంది. కళ్ళల్లో ఆ బాధకు నీళ్ళుకూడా ఊరాయి. కామాక్షికి తను చేసిన పొరపాటుకు నొచ్చుకుంటు కాఫీపొడుం డబ్బా తెచ్చి ఆ రక్తం కట్టుపడేలా అద్దింది.

తీరా వెలుగొచ్చాక డాక్టర్ దగ్గరికెళ్తే ఆయనకు ఎందువలన తగిలిందని అడిగాడు.

దానికి అవధాని మూలుగుతూ 'ఏం చెప్పమంటారు మా యింటావిడ సాగించిన ఎలుకల వేట కారణంగా ఎలుకనుకుని నా కాలి బొటనవ్రేలుపై చితకబాదిందండీ అబ్బా!' అంటూ ఆగాడు.

'డాక్టర్ కూడా అవధాని చెప్పిన మాటలకు నవ్వకుండా ఉండలేక పోయాడు.




SREE SRINIVASA FOUNDRY

Amman Kulam Street, COIMBATORE-641 037.